ఆఖరు తేది :                                                     ధరఖాస్తు సంఖ్య :

తెలంగాణ ప్రభుత్వము

విద్యుత్ తనిఖీ శాఖ

# సినిమా ఆపరేటర్ల పరీక్షల కొరకు దరఖాస్తు

(అభ్యర్థులు ఈ దరఖాస్తును, పూర్తి చేయుటకు ముందు, మొదటగా సూచనను గమనించవలెను)

గమనిక : (1) ఫొటో అతికించి గెజిటెడ్ అధికారిచే ఫొటో మీద ధృవీకరణ చేయించవలెను. అదే అధికారిచే దరఖాస్తు చివర మీరు చేసి మీ సంతకమును కూడా ధృవీకరణ చేయించవలెను

(2) సాధారణ విద్యార్హతల అసలు ప్రతులు మరియు వాటి యొక్క నకలు పత్రములు జతపరచవలెను.

ఫొటో

65 మీ.మీ.– 50 మీ.మీ

(ఇంటిపేరు)                (పేరు)

1. దరఖాస్తు దారు పూర్తి పేరు (విడి అక్షరములలో) :

2. తండ్రిపేరు :

3. పుట్టిన తేది మరియు వయస్సు (పుట్టిన తేదిని తెలుపు మౌలిక) మైన ధృవపత్రమును, మరియు నకలు పత్రమును జతపరచవలెను.

4. పూర్తి తపాలా చిరునామా :

| శాశ్వత చిరునామా | ప్రస్తుత చిరునామా |
|---|---|
| | |

5. సాధారణ విద్యార్హతలు (అసలు ప్రతిని మరియు నకలు ప్రతిని జత పరచవలెను.)

6. అభ్యర్థి షెడ్యూలు కులము / షెడ్యూలు తెగకు చెందినవాడా? అయినట్లయితే ఇవ్వబడిన నమూనాలో ధృవపత్రమును సమర్పించవలెను.

7. సాంకేతిక అర్హతలు ఏవేని ఉన్నచో, వాటి వివరములు (అసలు దృవపత్రములను మరియు నకలు ప్రతిని జతపరచవలెను)

8. అభ్యర్థి ఏ భాషలో పరీక్షను ఇవ్వదలచుచున్నాడు ? (మీరు కోరినభాషను ఉంచి, మిగిలిన భాషలు కొట్టివేయుదు)      తెలుగు / ఆంగ్లము

9. అభ్యర్థి పరీక్షకు/హాజరు కావలసని కేంద్రము      హైదరాబాద్

10. అప్రంటిసుషిప్పు రిజిస్ట్రేషను నంబరు, తేది

11. అభ్యర్థి అప్రెంటీసుషిప్పు పొందిన సినిమాహాలుల వివరములు :

| వరుస సంఖ్య | సినిమాహాలు పేరు | స్థలము | అభ్యర్థి పనిచేసిన ప్రొజెక్టరు తయారీ వివరములు | అప్రెంటీసుషిప్పు నుంచి | వరకు | కాలపరిమితి సంవత్సరముల సంఖ్య |
|---|---|---|---|---|---|---|
| 1 | | | | | | |
| 2 | | | | | | |
| 3 | | | | | | |
| 4 | | | | | | |
| 5 | | | | | | |

యజమాని –నిర్వహణ భాగస్వామిచేసంతకము చేయబడిన ధృవపత్రమును జత పరచవలెను.

12. అభ్యర్థి ఇదివరలో పరీక్షకు హాజరైనాడా ? అయినచో హాలు టికెట్టు సంఖ్య, తేది, పరీక్ష కేంద్రమును తెలియజేయుము.

13. మీరు ఎప్పుడయినను సినిమా ఆపరేటర్ల పరీక్ష ప్రవేశమునకు నిరాకరించబడినారా? అయినట్లయితే కారణములు తెలియజేయుము.

14. మీరు మాజీ సైనిక సిబ్బందికి చెందినవారయినట్లయితే ధృవపత్రపు శ్రేణిని తెలియజేయుము (విడుదల ధృవ పత్ర అసలు ప్రతిని ఇతర పత్రములను జత పరచవలెను).

15. పరీక్ష రుసుము నిమిత్తము **రూ.500–00లు** చెల్లించబడినదా? (చెల్లించినచో, అసలు చలానును జత పరచవలెను)
(1) చలాను సంఖ్య
(2) తేది
(3) ట్రెజరీ పేరు

16. దరఖాస్తు దారుని గుర్తింపు చిహ్నములు
1.
2.

17. దరఖాస్తుదారుని మాదిరి సంతకములు
1.
2.

18. జతపరచబడిన వాటి జాబితా :

| అసలు పత్రములు | నకలు పత్రములు |
|---|---|
| 1. | |
| 2. | |
| 3. | |
| 4. | |
| 5. | |

నేను పైన తెలిపిన వివరలములు నాకు తెలిసినంతవరకు, నేను విశ్వసించునంతమేరకు యదార్థమని ఇందుమూలముగా నిత్యనిష్టతో ధృవీకరించుచున్నాను.

స్థలము :

దరఖాస్తు దారుని సంతకము

నా సమక్షములో సంతకము చేయబడినది.

తేది :

గజిటెడు అధికారి సంతకము

స్థలము :

హోదా

కార్యాలయముద్ర

తేది :

కార్యాలయము ఉపయోగము కొరకు

## సినిమా ఆపరేటరు పరీక్ష కోసం అప్రంటీసుషిప్ ధృవ పత్రము

1. దరఖాస్తుదారు పూర్తి పేరు :

2. తండ్రి పేరు :

3. పుట్టిన తేదీ మరియు వయస్సు :

4. దరఖాస్తు దారుని గుర్తింపు చిహ్నములు : 1.

   2.

5. అప్రంటీసుషిప్ కాలము తేది నుండి తేది వరకు కాలపరిమితి : సం.లు నెలలు రోజులు

6. దరఖాస్తు దారుని ఈ క్రింద తెలిపిన వానిలో అనుభవము :

   (ఎ) విద్యుత్ పరికరములు సినిమా ప్రోడక్షన్స్ సంబంధించిన పరికరముల నిర్వహణలో పరిజ్ఞానము :

   (బి) ఫిలిమ్ జాయింటింగ్ రివైండింగ్ మరియు ప్యాకింగులో పరిజ్ఞానము :

   (సి) అప్రంటీసుషిప్ కాలములో నెలసరి జీతము (ఇచ్చిన యెడల):

పైన తెలిపిన వివరములు నాకు తెలిసినంతవరకు నేను విశ్వసించినంతవరకు యదార్థము అని ఇందుమూలముగా నిత్య నిష్టతో ధృవీకరించుచున్నాను.

తేది :

సంతకము ప్రొప్రయిటర్ (నిర్వహణ భాగస్వామి)

హోదా

సినిమాహాలు ముద్ర

---

షరా : దరఖాస్తు దారుడు పైన పేర్కొనబడిన పూర్తి వివరములు ఇవ్వని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

## FORM III

Serial No.

| | |
|---|---|
| S.C. | District Code : |
| S.T. | Mandal Code : |
| B.C. | Village Code : |
| Certificate No. | Date : |

## COMMUNITY, NATIVITY AND DATE OF BIRTH CERTIFICATE

(1) This is to certify that Sri/Smt./Kum ______________________________ Son/daughter of Sri ______________________________ of Village / Town ______________ Mandal ____________________ District ______________________________ of the State of Telangana belongs to __________________________ Community which is recognised as S.C./S.T./B.C. under :

The Constitution (Scheduled Castes ) order, 1950

The Constitution (Scheduled Tribes ) order, 1950

G.O.Ms. No.1793, Education, dated 25-9-1970 as amended from time to time (B.Cs.) S.Cs., S.Ts., list (Modification) Order, 1956, S.Cs. and S.Ts. (Amendment) Act, 1976.

(2) It is certified that Sri/Smt./Kum ______________________________ is a native of ____________________ Village/Town ________________ Mandal ______________________District of Telangana.

(3) It is certified that the place of birth of Sri/Smt./Kum. ________________________ is ______________________ Village/Town ______________ Mandal ______________________District of Telangana.

(4) It is certified that the date of birth of Sri/Smt./Kum. ________________________ is Day ______ Month _____ Year _____ (in words) ____________________ as per the declaration given by his/her father/mother/guardian and as entered in the school records where he/she studied.

Signature :

Date :

Name in Capital Letters :

(Seal) Designation :

---

Explanatory Note : While mentioning the Community, the Competent Authority must mention the sub-caste (in case of Scheduled Castes) and sub-tribe or sub-group (in case of Scheduled Tribes) as listed out in the S.Cs., and S.Ts., (Amendment) Act, 1976.

# తెలంగాణ ప్రభుత్వము

## విద్యుత్ తనిఖీ శాఖ

## సినిమా ఆపరేటర్ల పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు సూచనలు.

1. అభ్యర్థులు తమ స్వంత దస్తూరితో ఫారము నింపాలి.

2. 7వ తరగతి లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైనవారు. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు సంబంధించిన అభ్యర్థులు ప్రభుత్వము/ప్రభుత్వముచే గుర్తింపబడిన పాఠశాలయందు 7వ తరగతి వరకు చదివి 7వ తరగతి ఫెయిల్ అయినవారు అర్హులవుతారు అయితే వారు, తమ ధరఖాస్తుతో పాటు కులము సర్టిఫికెటును కూడా జతచేసి పంపాల్సి వుంటుంది. లైసెన్సు పొందిన 35 ఎం.ఎం./70 ఎం.ఎం. సినిమాలో ఒక సంవత్సరం పాటు అప్రెంటీసు షిప్పు శిక్షణ పొంది 18 సంవత్సరాల వయస్సు నోటిఫికేషనులో తెలుపబడిన తేదీ నాటికి పూర్తి చేసిన అభ్యర్థులు మాత్రమే సినిమా ఆపరేటర్ల పరీక్షలలో పాల్గొనటానికి అర్హులవుతారు.

3. ధరఖాస్తు ఫారానికి పైన నిర్దేశించిన స్థలములో అభ్యర్థి 65 యం.యం./ఎక్స్ 50 ఎం.ఎం. పాస్‌పోర్టు సైజు ఫోటోను అంటించాలి. ధరఖాస్తుపై కౌంటర్ సంతకము చేసి గజిటెడ్ అధికారియే, ఈ ఫోటో పై ధృవీకరణ సంతకము చేయాలి.

గమనిక : తెలంగాణ విద్యుచ్ఛక్తి బోర్డు, విశ్వవిద్యాలయములు వాణిజ్య సంస్థలు, కార్పోరేషనులు, ప్రభుత్వ యాజమాన్య సంస్థలు మున్నగు వాటియందు పనిచేయు ఆఫీసర్లు గెజిటెడు ఆఫీసర్లు కానందున వారు సంతకములు చేసిన ధరఖాస్తులు ఫోటోలు లేక ఏ యితరమైన పత్రములు చెల్లనేరవు. అటువంటి దరఖాస్తులు పూర్తిగా నిరాకరించబడతాయి.

4. అభ్యర్థి 65 యం.యం./ఎక్స్ 50 ఎం.ఎం. సైజులో తన మరో నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు దరఖాస్తుతో జత చేయాలి.

5. అభ్యర్థి విద్యార్హతలు, వయస్సు తెలిపే విద్యార్హతల సర్టిఫికెటు, వయస్సు, సర్టిఫికెటు అసలు ప్రతులను దరఖాస్తుతో జత చేయాలి. విద్యార్హతల విషయంలో రాయితీలు కోరే షెడ్యూలు కులము, షెడ్యూలు తెగల అభ్యర్థులు దరఖాస్తుతో జతచేసిన ఫారంలో కులం సర్టిఫికేట్లను దాఖలు చేయాలి. తహశీల్దారు హోదాకు తక్కువగాని రెవెన్యూ అధికారి నుంచి మాత్రమే ఈ కులం సర్టిఫికెట్లను పొందాలి.

6. 5వ అంశంలో తెల్పినట్లుగా అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు అదనంగా (అ) విద్యార్హత సర్టిఫికెటు (ఆ) వయస్సు సర్టిఫికెటు (ఇ) అప్రెంటీసు షిప్పు రిజిస్ట్రేషను సర్టిఫికేటు ధృవీకృత ప్రతులను కూడా దాఖలు చెయ్యాలి.

7. దరఖాస్తుతో జతచేసిన ప్రొఫార్మాలో మాత్రమే అప్రెంటీసు షిప్పు సర్టిఫికేట్లను దాఖలు చేయాలి.

గమనిక : సినిమా యజమాని గాని మేనేజింగ్ పార్టనర్ గాని మాత్రమే తమ హోదా తెల్పుతూ ఈ సర్టిఫికెటుపై సంతకము చేయాలి.

2. భాగస్తుడు లేదా మేనేజరు మొదలైనటువంటి ఇతర వ్యక్తులు జారీచేసే ఈ సర్టిఫికేట్లు చెల్లనేరవు.

3. సంతకము చేసే అధికారి తన హోదా, పేరు తెల్పని పక్షంలో సర్టిఫికేటు చెల్లనేరదు.

4. అభ్యర్థి తాను పనిలో ప్రవేశించిన తేదీని, ఏ తేదీ వరకు పనిచేసిన వివరాలను స్పష్టంగా ఇవ్వని పక్షంలో సర్టిఫికేటు చెల్లనేరదు.

5. సర్టిఫికేటులో ఉన్న తేదీలను వదిలివేసినా / సరిచేసిన / అక్షరాలను తిరిగి వ్రాసిన/చెరిపివేసిన, సర్టిఫికేటు చెల్లనేరదు.

6. ఒకదానికన్న ఎక్కువ సినిమాహాల్సు నుంచి సర్టిఫికేట్లు పొందాల్సి ఉన్నప్పుడు అభ్యర్థి తనకు అవసరమైన వన్ని ప్రతులను తీసి సినిమాహాళ్లలో పొందిన అప్రెంటీసుషిప్పులకు సంబంధంచిన సర్టిఫికెటులను విడివిడిగా దాఖలు చేయాలి.

8. సినిమా ఆపరేటర్ల పరీక్షలో పాల్గొనదలసిన అభ్యర్థులు దరఖాస్తు ఫారము ఇచ్చిన రీతి చలానా ద్వారా **రూ.500/-**లను దిగువ తెలిపిన పద్దు క్రింద చెల్లించి చలానా అసలు ప్రతిని దరఖాస్తుతో జతచేయాలి.

"పెద్ద పద్దు : 0043 విద్యుచ్ఛక్తిపై పన్నులు మరియు సుంకములు.

చిన్న పద్దు 103 సినిమాల విద్యుత్ తనిఖీ రుసుము".

**డిడిఓ కోడ్ 25000502001**

**గమనిక :** పైన పేర్కొన్న నిర్దిష్టమైన ఖాతా పద్దుకు పరీక్ష రుసుము చెల్లించని పక్షంలో దరఖాస్తు నిరాకరించబడును.

2. నోటిఫికేషను విడుదలకు ముందు వున్న తేదీగాని లేదా సినిమా ఆపరేటర్ల పరీక్షల దరఖాస్తు అందాల్సిన ఆఖరు తేదీ తర్వాత తేదీ గాని గల చలాను స్వీకరించడం జరగదు.

3. ఒకసారి చెల్లించిన రుసుమును వాపసు చేయడంగాని రిజర్వు చేయడం గాని ఇతర పద్దులను సర్దుబాటు చేయడంగాని జరుగదు.

9. దరఖాస్తు ఫారములోని 8, 9 గడులలో అభ్యర్థులు నిర్ధిష్టంగా పేర్కొనినను, పరిపాల సౌలభ్యము కొరకు తన ఇష్టమొచ్చిన కేంద్రాన్ని పరీక్ష భాషను కేటాయించే అధికారం సినిమా అపరేటర్ల పరీక్షల సంఘం కార్యదర్శికి వున్నది.

10. పూర్తి చేసిన దరఖాస్తులను ప్రభుత్వ ప్రధాన విద్యుత్ తనిఖీ అధికారి, మింట్ కాంపౌండ్, స్టోన్ బిల్డింగ్, హైదరాబాదు 500 063 రిజిష్టరు పోస్టులో పంపాలి. కవరు పై దిగువన ఈ విధంగా వ్రాయాలి. "సినిమా ఆపరేటర్ల పరీక్షకు దరఖాస్తు" దరఖాస్తు ఫారము ముందు పేజీపై ఎడమవైపు చివరన పేర్కొన్న ఆఖరు తేదీనగాని, అంతకు ముందుగా తేది, సమయము తర్వాత అందే దరఖాస్తులను పరిశీలించబడదు.

గమనిక : దరఖాస్తులను స్వయంగా ప్రభుత్వ ప్రధాన విద్యుత్ తనిఖీ అధికారి కార్యాలయములో అందజేసే పక్షంలో పేరు వ్రాసి, సీలువేసిన కవరులో వాటిని ఉంచాలి. ధరఖాస్తు దాఖలు చేసినట్లుగా కార్యాలయము నుంచి రశీదు పొందాలి.

11. సినిమా ఆపరేటర్ల పరీక్షలో ప్రవేశం పొందే నిమిత్తం తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చినా, లేదా పరీక్షల సమయంలో అక్రమ చర్యలు చేసిన అభ్యర్థులపై చట్టపరమైన శిక్షాచర్యలు తీసుకుంటారు. దానికి తోడు అభ్యర్థుల అరహతా సర్టిఫికేటు లేదా లైసెన్సును రద్దు చేస్తారు.

12. అసంపూర్ణమూన వివరాలతో దరఖాస్తులు దాఖలు చేసే పక్షంలో ఆ విషయంలో అభ్యర్థులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపరు. అంతేగాక దరఖాస్తులను నిరాకరిస్తారు.

13. 1970వ సం.పు ఆంధ్రప్రదేశ్ సినిమాల క్రమబద్ధీకరణ నియమావళిలోని 8వ అనుబంధంలోని 7వ పేరాలో వివరాలను అభ్యర్థుల నిమిత్తము దిగువ ఇవ్వడం జరిగింది.

7. పరీక్షలలో ప్రవేశం :

దిగువ తెల్పి అర్హతలు గలవారికే పరీక్షలలో ప్రవేశానికి అనుమతి ఇవ్వబడుతుంది.

(1) 7వ తరగతి లేదా సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారి విషయంలో 7వ తరగతి ప్రభుత్వ పాఠశాలయందు గాని, ప్రభుత్వముచే గుర్తించబడిన పాఠశాల యందుగాని చదివి 7వ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయినవారు అర్హులు.

(2) 1వ అంశము క్రింద పేర్కొబడిన నిబంధనలను సంతృప్తిపరిచ, లైసెన్సు పొంది సినిమా ధియేటరులో ఒక సంవత్సరము పాటు అప్రెంటీసుషిప్పు శిక్షణ పొందినవారు.

(3) సంవత్సరములో డిసెంబరు లో పరీక్షల తేది నాటికి 18 సంవత్సరముల వయస్సు పూర్తిచేసినవారు.

అయితే రక్షణ సర్విసులలో ప్రథమ లేక ద్వితీయ శ్రేణి సినిమా ఆపరేటర్లుగా పనిచేసిన మాజీ సైనికులు, ఇతర రాష్ట్రాలలోని లేదా బర్మా లేదా మరే ఇతర దేశాల నుంచి వచ్చిన కాందిశీకులకు చెందిన లైసెన్సు పొందిన ఆపరేటర్లు, లేక లైసెన్సు పొందిన సినిమా ధియేటర్లలో నిర్ణీత కాలం శిక్షణ పొందడం నుంచి మినహాయింపబడినవారు.

అంతే కాకుండా మద్రాసులోని ప్రభుత్వ కేంద్ర సాంకేతిక విద్యా సంస్థకు చెందిన సినిమా ఆపరేటర్లు పరీక్షలోగాని, దానికి సమానమైన పరీక్షలలోగాని ఉత్తీర్ణులైన అభ్యర్థులు, ఈ పరీక్షలలో పాల్గొనడం నుంచి మినహాయించబడాలి. అయితే అర్హతా సర్టిఫికేటు పొందడానికి అతను 6 నెలలకు తక్కువ కాకుండా అప్రెంటీసు షిప్పు శిక్షణ పొందాల్సి ఉంటుంది.

అంతేకాకుండా ఈ రాష్ట్రంలో పరస్పర ఒప్పందంగల ఇతర రాష్ట్రానికి చెందిన ప్రభుత్వంలోని అర్హతగల అధికారి మంజూరు చేసిన సర్టిఫికెటు లేదా లైసెన్సు పొందిన అభ్యర్థిని మరియు పైన పేర్కొనబడిన నిబంధన 7(1) సంతృప్తి పరచినవారు, ఈ రాష్ట్రంలో సినిమా ఆపరేటర్ల పరీక్షలో పాల్గొనడం నుండి మినహాయిస్తారు. అర్హత సర్టిఫికెటు పొందడానికి అర్హుడైన అభ్యర్థిగా భావిస్తారు.

వివరణ :-(1) ఈ ఆదేశాలు అమలులోనికి రావడానికి మందు నిర్ణీత రుసుము చెల్లించి హైదరాబాదు సినిమా ఆపరేటర్ల పరీక్షల మండలి, గౌరవ కార్యదర్శి వద్ద తమ పేరు నమోదు చేసిన అభ్యర్థులు మునుపటి రిజిస్ట్రేషను వివరాలను దాఖలు చేసినగానీ లేదా ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు వద్ద ఆ వివరాలు లభించిన గాని అతను ఈ ఆదేశాలకు అనుగుణంగా పేర్లు నమోదు చేసిన వారుగా భావించబడతారు.

వివరణ:-(2) అభ్యర్థి తన రిజిస్ట్రేషను సర్టిఫికెటు, నెంబరు, తేదీలను తాను శిక్షణ పొందుతున్న లైసెన్సు పొందిన థియేటరు పేరు. చిరునామాలను ప్రభుత్వ ప్రధాన తనిఖీ అధికారికి తెలియజేయాలి. థియేటరును మార్చిన యెడల కూడా ఆ విషయాన్ని తెలపాలి. అభ్యర్థి తన రిజిస్ట్రేషను సర్టిఫికెటు నెంబరు, తేదీనీ ఉదహరిస్తూ పై విషయం తెల్పాలి. దాని వెంట లైసెన్సు ఉన్నవారి ధృవీకరణ ఉత్తరాన్ని జతచేయాలి.

11. సినిమా ఆపరేటర్ల పరీక్షల సారాంశముల వివరములు :-

(1) సినిమాటోగ్రాఫ్ పరికరాల నిర్వాహణా పరిజ్ఞానం

మోషన్ పిక్చర్ ప్రాజెక్షన్ నిర్వహణ సూత్రాలు ప్రస్తుతం అమలులో నున్న ఇంటర్మిటెంట్ మోషన్ ఇంటార్మిటెంట్ ఇల్లూమినేషన్ల అవసరాలు.

(2) సౌండు రికార్డింగు, సౌండ్ రీపోడక్షన్, సౌండు అంప్లికేషన్ రకాలను, డైరికార్డింగు ఫోటోగ్రాఫిక్ రికార్డింగు మేగ్నెటిక్ రికార్డింగు గూర్చిన ప్రాథమిక పరిజ్ఞానము.

(3) ఫిల్ము యొక్క ఎమల్షన్ గ్లేజుల మధ్య వ్యత్యాస, పరిజ్ఞానము 8 ఎం.ఎం, 16 ఎం.ఎం. 35 ఎం.ఎం., 70 ఎం.ఎం. ఫిల్ముల రకాల సినిమాస్కోప్ ఫిల్ములు, పిక్చర్లు, సౌండు ట్రాక్‌ల పరిజ్ఞానం - స్ప్రోకెట్ హోలు డైమెన్షన్ వాటికి అమర్చడం పిక్చర్, ఫిల్ములో దానికి సంబంధించిన సౌండును విడదీయటం పిక్చర్ ఫ్రేమ్ సెకండ్లను, మీటర్లు అడుగుల వేగం విషయాలలో ప్రాజెక్టరులో ఫిల్ము నడిచే వేగం ప్రాజెక్షను రీలు పరిరక్షణ లీడరు ట్రయిలర్ల గుర్తింపు లీడర్, మోటారు స్టార్ట్ మార్కు, చేంజ్ ఓవర్ వర్కుల సమీకరణ.

(4) ప్రాజెక్టరులో ఫీడు టెకప్, మెగజైన్స్ వాటిలోని అగ్నిమాపక పరికరములు, హోల్డు బ్యాక్, టేక్ ఆఫ్ టెన్షన్, వాటి సర్దుబాఘుమాల్టీ-క్రాప్ ఇంటర్‌మీటెంట్, కదలికలు, షట్టర్సు, డిష్కు డ్రమ్ రకాలు మాస్టరు బ్లేడు, - కట్ ఆఫ్ (ఫ్లిక్కర్) బ్లేడు, టెవింగ్స్ - టావల్‌గెప్టు, ఎనిమినేషన్, యొక్క షట్టర్లు సర్దుబాట్లు, ఆటోమేటిక్ షట్టర్, ఫిల్మ్‌గేట్ అనుకూలమైన టెన్షన్‌కు సర్దుబాటుగేట్‌లో వేడి ప్రభావం, గేట్ కూలింగ్ పద్ధతి ఫిల్ము చెడిపోకుండాను 7 దెబ్బతినకుండాను చేసే విధంగా ప్రోకెట్ రోలరు క్లియరెన్సు, ప్రాజెక్టరు వేగాన్ని అరికట్టడం.

(5) ప్రొజెక్టర్ లేన్స్ - పోకల్ పొడవు గిపర్చర్ పోకల్ పొడవు ఎవర్చర్ లో ప్రభావం - క్రిటికల్ పోకసింగు పద్ధతులు - లైన్ చెకింగ్.

(6) ఫైర్, ఎలక్ట్రికల్ సర్కుట్, ఆడిటోరియం, ప్రొజెక్టర్ ప్రిఆంప్లిఫయర్, ఫొటొ ఎలక్ట్రికల్ సెల్, వివిధ వనరుల నుండి ఫోటోడయోడ్, ఆంప్లిఫయిర్, ఫయినల్ ఆంప్లిఫయర్, ఆర్క్ ల్యాంప్పు, లౌడ్ స్పీకర్ యొక్క ఎలక్ట్రికల్ సర్క్యుట్, లేఔట్, ప్రాధమిక పరిజ్ఞానం.

(7) ఇల్యూమినెంట్, ఇన్‌కాండిసెంట్‌ల్యాంప్, ఆర్క్ ల్యాంప్, హైనిన్‌టెన్‌సిటిలో రకాలు, భాలెస్టు రెసిస్టెంటు యొక్క కరెంటు వోల్టేజి అవరసరాలు, ఆర్క్ ఉపయోగించడానికి జనరేటర్లు రెక్టిగీయర్స్, అనుకూలమయిన, గరిష్ట స్థాయిలో ఫలితాల సాధనకు ల్యాంప్ హ్యూన్ లోని సర్దుబాటు, నిర్వహణ

(8) సౌండు హెడ్ - స్కేవింగ్ ఫాయింట్ వద్ద నిరంతర వేగం ప్రాముఖ్యత - వోమ్, ఫిట్టర్, మెకానికల్ ఫిల్టర్, వాటిని తొలగించడానికి ఉపయోగించే దాంపర్స్.

(9) ఫిల్ముట్రాక్ స్కేనాగు యొక్క రెండు పద్ధతులు - ఎక్సైటర్ ల్యాంపు దాని సర్దుబాటు ఎక్సైటర్ ల్యాంపుకు విద్యుచ్ఛక్తి సరఫరా

(10) పోకస్ ఆజతుమల సర్దుబాటు-స్కేవింగ్ తర్వాత సర్దుబాటు ఫ్లిట్ ఇమేజి.

(11) ఫొటోసెల్, ఫోటో డయర్స్-మైక్రొపోన్, పిక్‌అప్-ఆంప్లిఫైర్‌తో వాటిని కల్పడం.

(12) ఎంప్లిఫయిర్ దాని శక్తి, వోల్టేజి, అవసరాలను గూర్చిన ప్రాధమిక కార్యనిర్వహణా పరిజ్ఞానం యంప్లిఫయిర్ ఔట్‌పుట్, రేటింగ్, ఇంపెడెన్స్ ఆఫ్ ఆంప్లిఫయిర్ మ్యాచింగ్ స్పీకర్లు.

(13) ఆడిటోరియం, మెనిటర్ స్పీకరు పద్ధతి, వాటి పరస్పర సంబంధం హెచ్.పి.ఎల్.ఎఫ్. స్పీకర్ల ప్రయోజనం, ఆడిటోరియం స్పీకరు పద్ధతిలో క్రాస్ ఓవర్ నెట్ వర్కు స్పీకర్లో వచ్చే సర్వసామాన్యమైన లోపాలు.

(14) స్క్రీ-రికమెండెండు స్క్రీను, ఇల్యూమినేషన్, దాని కొలతలు, స్క్రీనుపై పొగ దుమ్ము చర్య పిక్చర్, సౌండు, ప్రమాణాలపై దాని ప్రభావము స్క్రీన్‌ను పరిశుభ్రం చేసే పద్ధతులు.

(15) ప్రొజెక్షన్ రూమ్, ప్రాక్టీస్-ఫిల్ము త్రెడింగ్-ఆర్కు సర్దుబాటు సౌండు లెవల్ సర్దుబాటు-కరెక్టు వేంజు, ఓవర్ ఇవ్వడం.

(16) పరిశుభ్రం చేయడం, మెకానికల్ విడిభాగాలు ఆప్టికల్ పరికరాలు రోజువారి మామూలు నిర్వహణ

(17) ఫిల్ము లూబ్రికేషన్ - మెకానికల్ విడిభాగాలు లూబ్రికేషన్ రోజువారి లూబ్రికేషన్, అవసరమైన పరికరాలు, అప్పుడప్పుడూ లూబ్రికేషన్ చేయవలసిన పరికరాలు.

(18) ట్రబుల్ షూటింగ్, మెకానికల్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ లోపాలను సరిచేయడం టెస్టు ల్యాంపు, పెన్‌టెస్టర్, మల్టీమీటర్ ఉపయోగించడం, పెన్‌టెస్టర్.

II. అగ్ని ప్రమాదాలకు అగ్నిమాసకం దానికి తగు జాగ్రత్తలు వహించే విషయంలో సి.ఓ.2, సి.టి.సి. లేదా ఎండిన పొడి మొదలైన వాటి వినియోగం

(1) అగ్ని విద్యుచ్ఛక్తి ప్రమాదాలు భ్రదతా చర్యలు

(2) అగ్నిమాపకం : వివిధ రకాలు, వివిధ పరిస్థితులలో అనుకూలమైన విధంగా వాటి వినియోగం

(3) అగ్నిమాపక పరికరాల నిర్వహణ చార్జింగ్, వోజల్స్ పరిశుభ్రత పరీక్ష చేయాల్సిన సమయములు, వాటి ప్రాథమిక లోపాలు, అగ్ని ప్రమాదం సంభవించే పక్షంలో తీసుకోవాల్సిన సాధారణ ముందు జాగ్రత్త చర్యలు.

III. ఎలక్ట్రిక్ పవర్ డైరెక్టు, ఆల్టర్నేటివ్ కరెంట్, వోల్టేజి ఎంపరేజి, మొదలైన వాటిని గూర్చిన ప్రాథమిక పరిజ్ఞానం

(1) ఎలక్ట్రిక్ సర్క్యుటు, మేజర్‌మెంట్స్, హైడ్రాలిక్ అనాలజి, డైరెక్టు కరెంట్, ఆల్టర్‌నేటివ్ కరెంట్ వోల్టేజి, కరెంట్ రెసిస్టెన్స్, పవర్, ఎనర్జీ, ఫ్రీక్వెన్సీ, వాటి మేజర్‌మెంట్స్‌ను గురించిన ప్రాథమిక అంశాలు

(2) ప్రొజెక్షన్ నిమిత్తము విద్యుచ్ఛక్తి పవరు, జనరేటర్‌తో నడిచే ఇంజన్, పబ్లిక్ సరఫరా పద్ధతి, విద్యుచ్ఛక్తి సరఫరా వనరును మార్చే సమయంలో ముఖ్యంగా 3 పేసుల వైరు పబ్లిక్ సప్లైయి మార్పిడి సమయంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు, చర్యలు, ప్రొజక్షన్ క్యాబిన్ యొక్క విద్యుచ్ఛక్తి అవసరాలు, ప్రొజెక్షన్ నిమిత్తం మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్ రెక్టిఫయర్ కన్వర్టర్స్ యొక్క అవసరం. వాటి ఉపయోగం అది పనిచేసే విషయంలో ప్రాథమిక పరిజ్ఞానం.

(3) ప్రొజెక్షన్ క్యాబిన్‌లో విద్యుచ్ఛక్తి పంపిణీ, కంట్రోల్ కండక్టర్లు ఇన్సులేటర్లు, స్విచ్చులు, ఫ్యూజుల రకాలు, వాటి రేటింగ్ వైరు, కేబిల్స్, విద్యుచ్ఛక్తిని తీసుకు వెళ్ళే శక్తి ఎర్తింగ్ దాని ప్రాముఖ్యత స్విచ్ బోర్డు , లెజిట్ వైరింగ్, కరెంటు లీకేజ్ షార్ట్ సర్క్యూట్ ప్రమాద నివారణ విషయాలలో తగు జాగ్రత్త.

IV. ఫిల్ముల హ్యాండింగ్, వైండింగ్, రిపేరింగ్, సమర్థ వంతంగా పరిశుభ్రత పరచడంలో ప్రావీణ్యత.

(1) ప్రొజెక్షన్ క్యాబిన్, రీవైండింగ్ రూముల డిస్పొజిషన్.

(2) రీవైండింగ్, రూమ్ ప్రాక్టీసు, రీవైండింగు, చెకింగ్, జాయింటింగ్, క్లీనింగ్, ఫిల్ముల రిపేరింగ్, ఫిల్ములను భద్రపరచడం, వాటిని నష్టపోకుండా ముందు జాగ్రత్తలు.

V. ఎలక్ట్రిక్ షాక్ నుండి బాధపడుచున్న వ్యక్తులకు చికిత్స చేసే పద్ధతులు.

(1) ప్రథమ చికిత్స : ఎలక్ట్రిక్ షాక్ ఫలితంగా శరీరంపై కలిగిన గాయాలకు సంబంధించి చేయాల్సిన ప్రథమ చికిత్సను గూర్చిన ప్రాథమిక పరిజ్ఞానము దాని అవగాహన.

(2) ఎలక్ట్రిక్‌షాక్ నుండి బాధపడుచున్న వ్యక్తులకు చేయాల్సిన చికిత్సా పద్ధతులు

VI. 2010వ సం॥పు కేంద్రీయ విద్యుచ్ఛక్తి అథారిటీ (యం.ఆర్.యస్.ఇ.యస్.) 30వ నిభందనల ప్రకారం అంశాల (సినిమాటోగ్రాఫ్సల నెలకొల్పడానికి సంబంధించినంత వరకు)ను గూర్చిన పరిజ్ఞానం.

సినిమాటోగ్రాఫ్స్‌లు నెలకొల్పడానికి సంబంధించినంత వరకు 2010వ సం॥పు కేంద్రీయ విద్యుచ్ఛక్తి అథారిటీ (యం.ఆర్.యస్.ఇ.యస్.) నిబంధనల 12, 15, 16, 18, 27, 28, 29 నింబంధనల అంశాల గురించి పరిజ్ఞానం.

2010వ సం॥పు కేంద్రీయ విద్యుచ్ఛక్తి అథారిటీ (యం.ఆర్.యస్.ఇ.యస్.) నిబంధనల నుంచి సంగ్రహించబడినది (సినిమాటో గ్రాఫ్ స్థాపనకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయి.)

12 వ నిబంధన : విద్యుచ్ఛక్తి సరఫరాలైన్ల, పరికరాల నిర్మాణం, స్థాపన, రక్షణ, నిర్వాహణ.

1. అన్ని విద్యుచ్ఛక్తి సరఫరాలైన, పరికరాలకు అవి నిర్వర్తింప వలసిన పనికి తగిన శక్తి పరిమాణం, తగినంత యాంత్రిక శక్తి ఉండాలి. ప్రమాదాన్ని నివారించే విధంగా వాటిని నిర్మించాలి, స్థాపించాలి. వాటి రక్షణ ఏర్పాట్లు చేయాలి, వాటితో పని చేయించాలి. నిర్వహించాలి.

2. ఈ నిబంధనలోని అంశాలలో మరో విధంగా నిబంధన చేసినే తప్ప దీని అమలు నిమిత్తం, భారతీయ ప్రమాణాల సంస్థకు చెందిన సంబంధిత నియమావళిని అనుసరించవచ్చు ఏదైన లోటుపాటు ఉండే సందర్భంలో ఈ నిబంధనలోని అంశాలు వర్తిస్తాయి.

15 నిబంధన : ఎర్తుడు మరియు ఎర్తె న్యూట్రల్ కండక్టర్స్ స్విచ్‌ల అక్కడ ఉన్న కట్‌ఔట్‌ల స్థానం.

కండెక్టర్లలో రెండు తీగెల వ్యవస్తతో కూడిన ఎర్తెడ్ కండెక్టర్ల లేక అనేక తీగల వ్యవస్తితో కూడిన న్యూట్రల్ కండెక్టర్లు, లేక అక్కడక్కడ అనుసరించబడిన కండక్టర్లు ఉన్నప్పుడు ఈ క్రింది షరతులును పాటించాలి.

11. అభ్యర్థులు తప్పుడు లేక దొంగ సర్టిఫికేట్లు తమ దరఖాస్తుతో పంపిన లేక ఏవిషయమయిన వంచనకు పాల్పడినను వారిపై ఈ క్రింది విధమైన కటిన చర్యలు తీసికొనబడును.

(ఎ) హాల్ టికెట్ రక్షత, ధృవపత్రము మరియు లైసెన్సు రద్దు చేయుట మరియు

(బి) 10 సంవత్సరముల వరకు పరీక్షలలో ప్రవేశమునకు అనుమతి నీయకుండుట.

(సి) దరఖాస్తుతో గజిటెడు అధికారులతో ధృవీకరించబడిన జిరాక్స్ విద్యార్హత ప్రతులనే పంపవలెను. పరీక్షల ప్రవేశమునకు అనుమతింపబడిన అభ్యర్థులు వారి విద్యార్హతల అనలు ధృవపత్రములను పరీక్ష హాలుకు తీసికొని రావలెను.

12. అభ్యర్థులు ఈ నోటిఫికేషను ఇచ్చిన తరువాత ఈ కార్యాలయము జారీ చేసిన అప్లికేషను ఫారములనే నింపి పంపవలెను. వేరే అప్లికేషను ఫారముగాని, ఇంతకు పూర్వము జారీ చేసిన అప్లికేషను ఫారము గాని అంగీకరింపబడవు.

1. అటువంటి కండక్టరును ఇతర లైను కండక్టరు నుండి విడమరచడానికి ఎర్తెడ్, లేక ఎర్తెడ్ న్యూట్రల్ కండక్టర్ లేక అక్కడ అనుబంధించబడిన కండక్టర్స్ యజమాని శాశ్వత స్వభావం గల ఒక సూచనను చేయవచ్చు. అటువంటి సూచనను ఈ క్రింది సూచించిన చోట ఉండాలి.

(ఎ) ఎర్తెడ్, ఎర్తెడ్ న్యూట్రల్ కండక్టర్లు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే వారి ఆస్తి అయినప్పుడు సరఫరా ప్రారంభమయ్యే చేట లేక దానికి సమీపంలో.

(బి) కన్స్యూమర్ వ్యవస్థలో కండక్టర్ భాగమైనపుడు, ఈ కండెక్టరును సప్లయర్ యొక్క ఎర్తెడ్ లేక ఎర్తెడ్ న్యూట్రల్ కండక్టరు అనుబంధం చేయవలసి వుంటుంది. ఈ రెంటిని అనుబంధం చేసిన చోట.

(సి) మిగతా అన్ని కేసులలో సరఫరా ప్రారంభమయ్యేలోగా ఒకటవ ఇన్‌స్పెక్టరు (లేదా ఇన్‌స్పెక్టరు సహాయం చేయడానికి నియుక్తుడైన గెజిటెడ్ ర్యాంకు కలిగిన ఏ ఇతర అధికారి అయినా సరే).

2 ఈ క్రింది మినహాయింపులకు లోబడి ఎర్తెడ్ కండెక్టర్లు లేక ఎర్తెడ్ న్యూట్రల్ కండక్టర్లు లైవ్ కండెక్టర్లతో పాటు చేసిన కట్‌ఔట్ లింకులు, స్విచ్‌లు లింకు స్విచ్‌లు కానట్టి వాటిని వేటిని గాని కట్‌ఔట్ లింకులను గాని, రెండు తీగల వ్యవస్త గల ఎటువంటి ఎర్తెడ్ కండెక్టరుకు గాని, అనేక తీగెల వ్యవస్థగల ఎర్తెడ్ న్యూట్రల్ కండెక్టరు గాని లేక అనుబంధించబడిన ఏ ఇతర కండక్టరుకు గాని అదనంగా కట్‌ఔట్ లింకులను గాని స్విచ్‌లను గాని లింక్‌డ్ స్విచ్‌లను గాని అమర్చరాదు.

(ఎ) పరీక్షించ నిమిత్తం ఏర్పాటు చేసిన స్విచ్చి

(బి) జనరేటర్ లేక ట్రాన్స్‌ఫార్మర్‌ను అదుపులో వుంచేటప్పుడు ఉపయోగించే స్విచ్ అమర్చబడి ఉండరాదు.

16వ నిబంధన :కన్స్యూమర్ ఆవరణలో ఎర్తెడ్ టెర్మినల్ :

(1) 58వ నిబంధనలో పేర్కొన్నట్లుగా సరఫరా ప్రారంభమయ్యే చోట లేక దానికి సమీపంలో అనువైన స్థితిలో కన్స్యూమర్ ఉపయోగార్థం కన్స్యూమర్ ఆవరణలో ఒక అనువైనక ఎర్తెడ్ టెర్మినల్‌ను సరఫరా దారు ఏర్పాటు చేసి నిర్వహించాలి.

మధ్యతరహా హై లేక అదనపు ఓల్టేజి కలిగిన యంత్రాలను ఏర్పాటు చేసినట్లయితే పైన పేర్కొన్న ఎర్తింగ్ ఏర్పాటుకు తోడు కన్స్యూమర్ అదనంగా ఒక స్వతంత్ర ఎలక్ట్రోడుతో సహా తన స్వంత ఎర్తింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. (దాని నిర్వహణ కూడా తనే చూడాలి).

ఇన్‌స్టలేషన్ తన సిస్టంకు అంతకు ముందే అనుబంధించబడి ఉన్నట్లయితే 1966 జూన్ 30వ అంతకు ముందు ఏర్పాటు చేసిన కన్స్యూమర్ ఎర్తింగ్ అరేంజిమెంట్స్ సంతృప్తికరంగా ఉన్నాయని తలచినట్లయితే సరఫరాదారు ఎటువంటి ఎర్త్ టెర్మినల్‌ను ఏర్పాటు చేయడం జరగదు.

(2) సరఫరాదారుకు చెందిన ఎర్తెడ్ టెర్మినల్ దీని లీడులో మెకానికల్ డామేజిని నివారించడానికి తగు జాగ్రత్తలన్నీ కన్స్యూమర్ తీసుకోవాలి.

(3) అటువంటి ఎర్తెడ్ టెర్మినల్‌ను ఏర్పాటు చేయడానికి అయ్యే ఖర్చును, సరఫరాదారు కన్స్యూమర్‌ను 82వ నిబంధనలోని

(2)వ ఉప నిబంధన క్రింద వసూలు చేయవచ్చు.

18 వ నిబంధన : ప్రతి మధ్యతరహా హైఎక్స్ట్రా ఇన్‌స్టలేషన్ల యజమానులు కొట్టవచ్చినట్లు కనబడేలాగా శాశ్వతంగా ఒక ప్రమాదం నోటీసు బోర్డును హిందీ, ఆ జిల్లాలోని స్థానిక భాషలో వ్రాసి తగిలించాలి. ఈ ప్రమాదం బోర్డు ఇన్‌స్పెక్టరు ఆమోదం పొందిన టైప్‌లో ఉండాలి. ఈ బోర్డును ఈ క్రింది చోట్ల తగిలించాలి.

(ఎ) ప్రతి మోటారు, జనరేటరు, ట్రాన్సుఫార్మరు ఇతర ఎలక్ట్రికల్ ప్లాంటు వీటిని అదుపులో పెట్టే పరికరాలతో సహా అన్ని పరికరాల వద్ద.

(బి) అన్ని హెవీ, ఎక్స్ట్రా హై ఓల్టేజి ఓవర్ హైడైన్సు సపోర్టుల వద్ద.

(సి) హై ఓల్టేజి సరఫరా అవసరమయ్యే ల్యూమినస్ ట్యూబు ఫైన్ ఎక్స్‌రే, ఇలాంటివే హై ఫ్రీక్వెన్సీ ఇన్‌స్టలేషన్ వద్ద, ఏ జనరేటరు, మోటారు, ట్రాన్స్‌ఫార్మరు తదితర పరికరాల వద్ద ఎటువంటి ప్రమాదం నోటీసు బోర్డులను తగిలించడం సాధ్యపడకపోయినట్లయితే ఆ బోర్డులను వీటికి సాధ్యమైనంత సమీపంలో వ్రేలాడ గట్టాలి. "ప్రమాదం" అన్న పదాన్ని, ఆ పరికరం ఓల్టేజ్‌ని శాశ్వతంగా దానిపై (పెయింటుతో చెయ్యాలి)

జనరేటరు, మోటారు, ట్రాన్సుఫార్మర్లు తదితర పరికరాలు ఎన్‌క్లోజర్‌లో అమర్చబడినట్లయితే ఆ ఎన్ క్లోజర్ పైన అమర్చిన నోటీసు బోర్డు ఈ నిబంధన అవసరాలకు సరిపోతుంది.

27వ నిబంధన :- రక్షణ పరికరాలకు వర్తించే అంశాలు

(1) విద్యుచ్ఛక్తి వల్ల ప్రజ్వరిల్లే మంటలను అర్పడానికి పనికి వచ్చే ఫైర్ ఎస్టింగ్విషర్స్‌తో పాటు మంటలను ఆర్పడానికి వెంటనే ఉపయోగించడానికి గాను ఫైర్ బక్కెట్లతో పరిశుభ్రమైన పొడి ఇసుకను నింపి కొట్టవచ్చినట్లు కనబడేటట్లుగా అనుకూలమైన చోట్ల అన్ని జనరేటింగ్ స్టేషన్లలోను (ఎన్‌క్లోజుడు స్విచ్ స్టేషన్) ఉంచాలి.

(2) ప్రతి జనరేటింగ్ స్టేషన్, ఎన్‌క్లోజ్డ్ స్టేషన్, ఎన్‌క్లోజ్డు స్విచ్ స్టేషను, అవి పనిచేసే సమయంలో తక్షణం అందుబాటులో ఉండేటట్లుగా ప్రథమ చికిత్స పెట్టెలు, లేక కప్ బోర్డులను కొట్టవచ్చినట్లుగా కనబడేటట్లు గుర్తించి అమర్చాలి. మార్చడానికి వీలు లేని సబ్‌స్టేషన్స్, స్విచ్ స్టేషన్‌లో తప్ప అటువంటి పెట్టెలను కప్ బోర్డులను ప్రథమ చికిత్స తెలిసిన వ్యక్తి ఆధీనంలో ఉంచాలి. అట్టి వ్యక్తులలో ఒకరు పనివేళలలో అందుబాటులో ఉండాలి.

28వ నిబంధన :- విద్యుద్ఘాతం తగిలిన వ్యక్తులను రక్షించడానికి సూచనలు :-

1. విద్యుద్ఘాతమునకు గురైన వారికి చేయవలసిన చికిత్సను గురించిన సూచనలను హిందీలోను, ఆ జిల్లాలోని స్థానిక భాషలోను వ్రాసి కొట్టవచ్చినట్లు కనబడిన చోట ప్రతి జనరేటింగ్ స్టేషను, ఎన్‌క్లోజ్డు స్టేషను, ఎన్‌క్లోజ్డ్ స్విచ్ స్టేషనులోను 1948, ఫ్యాక్టరీల చట్టములోని 2వ నిబంధనలు (ఎమ్) విభాగంలో నిర్వచించినట్లుగా విద్యుచ్ఛక్తి ఉపయోగించే ప్రతి ఫ్యాక్టరీలోను నోటీసుబోర్డుకు తగిలించాలి. ఇన్‌స్పెక్టరు లేక (ఇనస్పెక్టరుకు సహాయపడేందుకు నియుక్తులైన ఇతర అధికారి) యజమానికి నోటీసు పంపటానికి వీలున్నటువంటి విద్యుచ్ఛక్తిని ఇచ్చే ప్రాంతాలలో కూడా నోటీసు బోర్డును తగిలించాలి.

2. ఈ సూచనలు ప్రతులను ఇందుకోసం కేంద్రప్రభుత్వం లేక రాష్ట్ర ప్రభుత్వంచే నియుక్తులైన అధికారి లేక అధికార్లు కేంద్రప్రభుత్వం లేక రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకు సరఫరా చేయాలి.

3. ప్రతి జనరేటింగు స్టేషన్ ఎన్‌క్లోజ్డ్ ను సబ్‌స్టేషన్, ఎన్‌క్లోజ్డ్ స్విచ్‌స్టేషన్, ప్రతి ప్యాక్టరీ, లేక ఈ నిబంధనల వర్తించు ఇతర ఆవరణల యాజమాని తాను పనిలో నియమించే వ్యక్తులందరికి, ఉపనిబంధన (1)లో పేర్కొన్న సూచనలను గురించి తెలుసునని, వారికి ఆ సూచనలను అమలు జరుపగల శక్తి ఉన్నదని హామీ యివ్వాలి.

29వ నిబంధన : కన్‌జ్యూమర్లు, యజమానులు, ఎలక్ట్రికల్ స్విచ్‌లు, కంట్రాక్టర్లు, ఎలక్ట్రికల్ వర్క్‌మెన్, సరఫరాదార్లు తీసుకోవలసిన జాగ్రత్తలు.

1. ల్యాంపులు, ఫ్యాన్లు, ఫ్యూజులు, లోవోల్టేజి గృహపరికరాలు, ఫిట్టింగుల వంటి విద్యుచ్ఛక్తి కెపాసిటీనిగాని, స్వభావాన్ని మార్చనటువంటివి తప్ప, మార్పులు, చేర్పులు, రిపేర్లు సర్దుబాటుతో సహా ఎటువంటి ఎలక్ట్రికల్ ఇనస్టలేషన్ వర్కు, కన్‌జ్యూమర్ లేక యజమాని ఆవరణలో అతని కోసం జరగరాదు. ఇటువంటి పని రాష్ట్ర ప్రభుత్వము అనుమతి పొంది కాంట్రాక్టరుచే లేక రాష్ట్ర ప్రభుత్వముచే గుర్తించబడిన కాంపిటెన్సీ సర్టిఫికెట్‌ను పొందిన వ్యక్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో మాత్రమే జరగాలి.

కేంద్ర ప్రభుత్వము కొరకు లేక ప్రభుత్వం తరపున ఈ పని జరుగుచున్నట్లయితే గనులు, నూనె నిక్షేపాలు, రైల్వే విషయంలో కేంద్ర ప్రభుత్వం మిగతా కేసుల్లో రాష్ట్ర ప్రభుత్వం అధికార గెజెట్‌లో ప్రకటన ద్వారా సాధారణంగా కన్‌జ్యూమర్లు, యజమానులందరికిని, సాధారణంగాను, లేక నిర్దిష్ట తరగతుల కన్‌జ్యూమర్లుకు, యజమానులకు, పై పనుల విషయంలో ఇటువంటి షరతుల నుండి ఈ పనులు రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి పొందిన కాంట్రాక్టరుచే చేయించాలన్న నిబంధన నుండి మినహాయింపు ఇవ్వవచ్చు

2. సరఫరాదారుకు చెందిన ఏ పరికరానికి (1)వ ఉపనిబంధనను అతిక్రమించి ఎటువంటి ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషనూ అనుబంధం చేయరాదు.

3. ఈ 1వ ఉప నియమావళి లోని అంశాలు ఏదైనా ఒక రాష్ట్రంలోగాని, ఆ రాష్ట్రంలో కొంత భాగంలో గాని, ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికార గెజెట్ ద్వారా ప్రకటించిన తేదీ నుండి అమలులోనికి రావాలి.

అయితే పైన పేర్కొన్న ఉప నిబంధనలలోని అంశాలు కేంద్రప్రభుత్వం అధికార నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించిన తేదీ నుండి నూనె క్షేత్రాలు, గనులు లేదా రైల్వేలు, కేంద్ర ప్రభుత్వంగాని దాని తరపున గాని నిర్వహించే ఇతర పనులకు వర్తించాలి.